జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శనివారం, డిసెంబర్ 27, 2025 | పేజీలు: 3


## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులపైన


# సందర్శన

-రైతు రుణమాఫీ కాని బాధితులతో సమావేశం

-ఎరుకల సంఘం సభ్యులతో మాట్లాడటం

-మామిడి మార్కెట్ రైతులతో ముఖాముఖి

-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేడు కొల్లాపూర్ రాక



**కొల్లాపూర్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న కల్వకుర్తి ఇరిగేషన్ ఎల్లూరు గ్రామ శివారులో పంప్ హౌస్ ను10.00 గంటలకు సందర్శన10.30 గంటలకు పాలమూరు రంగారెడ్డి ఎల్లూరు పంప్ హౌస్ సుదర్శన.11.00 గంటలకు పెంట్లవెల్లి మండల కేంద్రంలో499 రైతులకు రుణమాఫీ కాని బాధితులతో సమావేశం.11.30 కొల్లాపూర్ మరియు పెద్దకొత్తపల్లి ఎరుకల సంఘం సభ్యులతో మాట్లాడటం.12.00 గంటలకు కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం సభ్యులతో సమావేశం.12.30 నర గంటలకు కొల్లాపూర్ మామిడి మార్కెట్ సందర్శన. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 25 టిఎంసిల మిగులు జలాలను తీసుకునే ప్రతిపాదనలతో 2025లో కేఎల్ఐ

-మిగతా 2లో..



## లక్ష్మీనరసింహస్వామి

# బ్రహోత్సవాలు

-జాతర పోస్టర్ విడుదల -శివలింగ రూపంలో దర్శనం

-విభూది రేఖలతో నిలువునామాలతో భక్తులకు దర్శనం

-శివలింగ రూపంలో స్వామి దర్శనం

-రిజర్వాయర్ ఒడ్డున లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం

-ఇక్కడి ప్రాంతం రెండవ యాదాద్రి అని కూడా పిలుస్తారు

-ఇక్కడ స్వామిని నమ్ముకున్న భక్తులకు

-కొంగుబంగారం చేస్తాడన్న నమ్మకం





**కొల్లాపూర్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి**
సింగోటం గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రము ఈ ఏడాది లక్ష్మీనరసింహస్వామి జాతరకు దేవస్థాన కమిటీ వాళ్లు పోస్టర్ల విడుదల బ్రహ్మోత్సవముల రథోత్సవం తేరు రాయలసీమ ప్రాంతం వాసులు తెలంగాణ ప్రాంత వాసులు రెండు రాష్ట్రాల ప్రజలు లక్ష్మీ నరసింహ స్వామి తేరు మహోత్సవము చూడడానికి పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. సింగోటం గ్రామం దేవాలయ గరిగుడిలో ఉగ్రరూపంలో కనిపించే శివలింగం ఆ శివలింగానికి విభూది రేఖలతో పాటు నిలువుగా నామాలు శైవ వైష?వ సముద్రాలయంలో జరిపే పూజలు ఏడాదికోసారి నిర్వహించే మహా జాతర ఈ విశేషాన్ని నరసింహస్వామి

-మిగతా 2లో..

## సమ సమాజం కోసం శతాబ్ద పోరాటాల

# పునరంకితం

## – పేదలందరి రక్షణ కవచమే సిపిఐ



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిరావే దినోత్సవం సందరరేగా మహబూబ్‌నగర్‌లోని సురవరం వెంకటరాంరెడ్డి భవనంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎం. నరేందర్ రెడ్డి, కామ్రేడ్ ఎండి హాజీ ముఖ్య అతిథులుగా పాల్గొని సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ కార్యదర్శి కోటకద్ర నరసింహ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందరరేగా కామ్రేడ్ ఎం. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత వందేళ్లుగా పేద ప్రజల పక్షాన నిలబడి అనేక ప్రజా ఉద్యమాలు నడిపిన ఘనత సిపిఐకే దక్కుతుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ మాట్లాడుతూ కష్టజీవుల వెన్నంటే సిపిఐ నిలబడిందని, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేకమంది నాయకులు జైలు జీవితం గడిపారని తెలిపారు. భూమి కోసం జరిగిన పోరాటాల్లో 4500 మంది కమ్యూనిస్టులు రక్తార్పణ చేశారని

-మిగతా 2లో..

## ప్రజాభద్రతే పోలీసుల లక్ష్యం : ఎస్పీ

-నేరాల నియంత్రణ, ఎన్నికల భద్రత, మహిళలు, బాలికల రక్షణలో జిల్లా పోలీసుల సమర్ధ పనితీరు

-రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై కఠినచర్యలు

-ప్రజలకు చేరువైన పోలీసింగ్‌తో విశ్వాసం

-మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి

2 లో



# లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

భక్తులకు కొలిచేవారికి కొంగు బంగారముగా దర్శనమిస్తారు అన్న నమ్మకం భక్తులకు కొంగుబంగారంగా అనే విధముగా నమ్మకంతో భక్తులు పూజలు చేస్తారు. భక్తుల పూజలు అందుకుంటున్న సింగోటం లక్ష్మీనరసింహస్వామి ఉగ్ర రూప అవతారంలో శివలింగంలో ఆలయ గరగుడిలో కనిపిస్తారు, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయము కొల్లాపూర్ కు దాదాపు పది కిలోమీటర్ల దూరంలో సింగోటం అనే గ్రామంలో ఉంది సింగసముద్రం రిజర్వాయర్ ఒడ్డున వెలిచిన మహిమనిత్య త క్షేత్రం సింగోటం ప్రసిద్ధి చెందినది. ఈ ప్రాంతము రెండోవ యాదాద్రి అని కూడా పిలుస్తారు, సాధారణంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆయన స్వామి తన దేవేరితో కలిసి కొండ గుహల్లోనే దర్శనం ఇస్తాడు. ఇక్కడ మాత్రమూ లక్ష్మీ నరసింహ స్వామి శివలింగ రూపంలో కొలువై భక్తజనులను అనుగ్రహిస్తాడు ఇక్కడ స్వామివారికి ఒక చరిత్ర ఉన్నది.సింగోటం గ్రామం కొల్లాపూర్ మండలం నాగర్ కర్నూల్ జిల్లా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు జరుగు బ్రహ్మోత్సవాల జాతర తేదీ 18-1-2026 సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం తీరు లాగుతుండగా లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకోవడానికి రెండు రాష్ట్రాల ప్రజల సందడి. కళ్యాణ మహోత్సవం తేదీ 16-01-2026 శుక్రవారం రోజు రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణం. తేదీ 17-01-2026 శనివారం రోజు ప్రహ్మోత్సవం రాత్రి 7 గంటలకు స్వామివారికి. తేదీ 19-01-2026 సోమవారం రాత్రి 7 గంటలకు తెప్పోత్సవం స్వామివారికి జరుగును. తేదీ 21-01-2026 బుధవారం రోజు హంస వాహన సేవ స్వామివారికి సాయంత్రం 6 గంటలకు. వివిధ ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు మీ యొక్క మొక్కుబడులను డబ్బులు కానీ వేరే ఇంకేమైనా కానీ స్వామివారి హుండీ లో మాత్రమే వేయగలరని ఆలయ కమిటీ దేవస్థానము ప్రకటించినది. జాతర మొదలు అయిన రోజు నుండి అయిపోయేంతవరకు స్వామి వారి దగ్గర నిత్యం భోజనా కార్యక్రమాలు ఆలయ కమిటీ ద్వారా అన్న దాత సుఖీభవలు ఉంటాయి. సింగోటం జాతరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు ఉంటాయి హైదరాబాదు నుండి కర్నూలు జిల్లా నుండి అచ్చంపేట నుండి నాగర్ కర్నూల్ నుండి కల్వకుర్తి నుండి అన్ని డిపోలో నుండి స్వామి దగ్గరికి రావడానికి ఆర్టీసీ సౌకర్యాలు మీకు అందుబాటులో ఉంటాయి. రాజా ఎస్ వి కే బి ఆదిత్య లక్ష్మణరావు ఫౌండర్ టెస్ట్ చైర్మన్ రథోత్సవములు స్వామివారి రథం లాగుటలో పాల్గొంటారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో అమరవీరుల కుటుంబాలకు సన్మానం

**కొల్లాపూర్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన అమరవీరుల కుటుంబాలను సిపిఐ జాతీయ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్ నరసింహ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ సిపిఐ పార్టీ కంట్రోలింగ్ కమిటీ సభ్యులు ఆనంద్ జీ ఘనంగా సన్మానించి సత్కరించారు నాగర్ కర్నూల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు ఈ సందరరేగా 1926 డిసెంబర్ నుండి 2025 డిసెంబర్ 26వ తేదీ వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరం అడుగులో పెట్టడంతో పార్టీ అభిమానులను పార్టీ కోసం నిరంతరం పనిచేసిన కుటుంబాలను పార్టీ కోసం పని చేసి అమరులైన ఆ కుటుంబాల తో పాటు అమరవీరుల కుటుంబాలను ఘనంగా శాలువాలతో సత్కరించి (శతాబ్ది ఉత్సవాల గుర్తుతో తయారుచేసిన జ్ఞాపక పీఠాలను) మెమొంట్లనుసిపిఐ నేతలు అందజేశారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో సిపిఐ పార్టీ కోసం పని చేసిన త్యాగశీలుల కుటుంబాలను సైతం వారు సన్మానించారు ఎక్కువ శాతం నాగర్కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ నియోజక వర్గం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కల్వకుర్తి ప్రాంతాలలో పార్టీ కోసం పనిచేసిన అమరుల కుటుంబాలను ఒకతాటిపై తీసుకువచ్చి ఆ వేదికపై అందరిని ఆ కుటుంబాలను ఘనంగా సత్కరించి సన్మానించారు కొల్లాపూర్ కు చెందిన సిఆర్ శర్మ కుటుంబాన్ని షక్కెర క ృష?య్య కుటుంబాన్ని సింగోటం గ్రామ ఆర్ రామచంద్రయ్య కుటుంబాన్ని దేవల్ తిరుమలాపురం గ్రామానికి చెందిన సిపిఐ నేత ఉస్సేనయ్య లను ఘనంగా సత్కరించి సన్మానించారు ఈ సందరరేగా పేద ప్రజల కోసం పోరాటం చేసిన పార్టీ ఏదైనా ఉన్నదా అంటే సిపిఐ పార్టీ అని వారు నేతలు పేర్కొన్నారు ఒకే పార్టీలో ఉంటూ నూట ఒక సంవత్సరం గా ప్రజల కోసం కార్మిక సంఘాల కోసం నిరంతరం వారి సంక్షేమం కోసం పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎర్రజెండా అని వారు వక్తలు వెల్లడించారు ఈ కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ నియోజక వర్గం లోని పెద్దకొత్తపల్లి సింగోటం కొల్లాపూర్ చంద్రకల్ నక్కలపల్లి అంబడిపల్లి లాంటి ప్రాంతాల నుంచి వచ్చిన అమరవీరుల కుటుంబాలను ఘనంగా సత్కరించి సన్మానించారు.



## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులపైన సందర్శన

ప్రాజెక్టుకు రూ.2.990 కోట్ల వ్యయంతో ప్రారంభించారు ఈ ప్రాజెక్టును మూడు లిఫ్టులుగా విభజించారు కొల్లాపూర్ మండలం ఎల్లూరు వద్ద మొదటి లిఫ్టు పెద్దకొత్తపల్లి మండలం జొన్నల బోడ వద్ద రెండో లిఫ్టు నాగర్ కర్నూల్ మండలం గుడిపల్లి వద్ద మూడో లిఫ్టు నిర్మించారు. మొదటి లిఫ్టు నుంచి 13 వేల ఎకరాలకు సాగునీరు రెండో లిఫ్టు నుంచి 47 వేల ఎకరాలకు సాగునీరు మూడో లిఫ్ట్ నుంచి 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు మొత్తము 3.40 లక్షల ఎకరాల కు నీరన్నించేందుకు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు కేఎల్ఐ కాలువల నిర్మాణం రిజర్వాయర్లు నిర్మాణం పూర్తి చేసుకునే కేఎల్ఐ ద్వారా స్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అంది అవకాశం ఉంటుంది.వీటిని సందర్శించి పరమశించి రైతులను మళ్లీ తిరిగి నాగర్ కర్నూల్ కు ప్రయాణం చేరుకుంటుంది అని సమాచారం ఉన్నది.

## సమ సమాజం కోసం శతాబ్ద పోరాటాల పునరంకితం

గుర్తుచేశారు. జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న దేశవ్యాప్త బహిరంగ సభను లక్షలాదిగా విజయవంతం చేయాలని, జిల్లాల నుంచి వందలాదిగా పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు సిపిఐ శతాబ్ద ఉద్యమాలను ఘనంగా కొనసాగిస్తుందని, "దున్నేవాడికి భూమి" నినాదాన్ని ప్రజల్లోకి తెచ్చినది కమ్యూనిస్ట్ ఉద్యమమేనని నాయకులు పేర్కొన్నారు. దేశంలో ప్రత్యామ్నాయం దిశగా సిపిఐ ముందుకు సాగుతుందని, సమ సమాజ స్థాపన, సోషలిజం సాధన పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక, కర్షక, మహిళ, యువత, విద్యార్థి వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగుతాయని చెప్పారు. దేశ ప్రజలందరినీ కుల%--%మతాలకు అతీతంగా సంఘటితం చేయడానికి సిపిఐ అహర్నిశలు ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సురేష్ కొండపల్లి, రాము, కె. పద్మావతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహేష్, సత్యనారాయణ రెడ్డి, చాంద్ భాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, గంటల శ్రీను, ఎస్కే దావీద్, ఇందిరక్క, అంజమ్మ, పుష్ప, హరి, నరసింహులు, ఎల్. పెంటయ్య, రమేష్, గుడ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభద్రతే పోలీసుల లక్ష్యం : ఎస్పీ

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

నేరాల నియంత్రణ, ఎన్నికల భద్రత, మహిళలు,బాలికల రక్షణలో 2025 లో జిల్లా పోలీసుల సమర్థ పనితీరనీ జిల్లా ఎస్పీ జానకి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ శాఖకు సంబంధించిన 2025 సంవత్సరపు వార్షిక నివేదికను విలేకరుల సమావేశం ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన శాంతి భద్రతలు, నేర నియంత్రణ, మహిళలు,బాలికల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణలో సాధించిన ముఖ్యమైన విజయాలను ఎస్పీ వివరించారు.ఈ సంవత్సరం జిల్లా పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ? లక్ష్యంగా రోజువారీ విధులతో పాటు- ప్రకృతి విపత్తుల సమయంలో కూడా ప్రజలకు నిరంతర సేవలు అందించారు.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కఠిన భద్రతా చర్యలు చేపట్టి ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించారు. ఎన్నికల తనిఖీల్లో రూ.11,08,250 నగదు, 1050.23 లీటర్ల మద్యం (విలువ రూ.6,93,858) స్వాధీనం చేసుకోగా, రూ.7,200 విలువగల ఉచితాల పంపిణీ సామగ్రి పట్టు-బడింది. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 9 కేసులు నమోదు చేసి, 458 మెమోలు జారీ చేసి, 640 మందిని బౌండ్ ఓవర్ చేశారు. 73 నాకాబందీ ఆపరేషన్లతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యా యన్నారు.నేర నియంత్రణలో భాగంగా 2024లో 5937 కేసులు నమోదుకాగా, 2025లో 5662 కేసులు మాత్రమే నమోద య్యాయి, దీంతో నేరాల రేటు- సుమారు 5 శాతం తగ్గింది. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు 2024లో 9252 కాగా, 2025లో 11775 దరఖాస్తులను స్వీకరించి తక్షణ చర్యలు తీసుకు న్నారు.మహిళలు మరియు బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ షీ టీ-మ్స్, పోలీసు సురక్షా కళాబృందం మరియు భరోసా కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచారు. "ప్రజాభద్రత పోలీసు బాధ్యత" అనే నినాదంతో గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. భరోసా కేంద్రంలో 168 కేసులు నమోదు కాగా, 119 కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించారు.రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించగా,ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు 2024లో 235 కాగా 2025లో 231 అయ్యాయి.ప్రాణాంతకము కాని ప్రమాదాలు 2024లో 255 కాగా 2025లో 286 అయ్యా యన్నారు.జాతీయ రహదారుల్లో ప్రమాదాలు 2024లో 425 నుంచి 2025లో 475కు పెరిగాయి.ఇతర రహదారుల్లో ప్రమాదాలు 2024లో 140 కాగా 2025లో 155 అయ్యాయి.మొత్తం రోడ్డు ప్రమాద కేసులు 2024లో 1055 కాగా, 2025లో 1103 నమోదయ్యాయి.డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుని 2025లో 3245 కేసులు, 2024లో 2578 కేసులు నమోదు చేశారు. 2025లో రూ.32,59,386 జరిమానా, 2024లో రూ.28,94,085 జరిమానా విధించగా, 2025లో 21 మందికి, 2024లో 5 మందికి జైలు శిక్షలు విధించబడ్డాయి.సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా 2025లో 1475 దరఖాస్తులు స్వీకరించి 220 కేసులు నమోదు చేశారు. మొత్తం రూ.2,18,17,758 నష్టం జరగగా, అందులో రూ.1,98,79,364 విలువైన మొత్తాన్ని బాధితులకు తిరిగి అందించారు. గత సంవత్సరం కంటే 125 కేసుల్లో ఎక్కువగా రికవరీ చేయడం విశేషం.సిఐఆర్ పోర్టల్ ద్వారా 1173 మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగించారు.ఆస్తి నేరాల రికవరీ 29.85శాతం నుంచి 46.89శాతం కు పెరిగింది. 2025లో 327 ఆస్తి నేర కేసులు నమోదు కాగా, 215 మందిని అరెస్టు చేసి రూ.99,83,318 విలువైన ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాపై 32 మందిని అరెస్టు చేసి 11.850 కిలోల గంజాయి, 22 కిలోల ఆల్పరాజోలం (విలువ రూ.15,23,125) స్వాధీనం చేసుకున్నారు.ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా ఈ సంవత్సరం 1059 మంది బాలురు, 17 మంది బాలికలను బాల కార్మికులుగా ఉన్న స్థితి నుంచి విముక్తి చేసి కుటు-ంబాలకు అప్పగించారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఈ సంవత్సరం1608 ఎఫ్ఐఆర్ కేసులు2739 డిడి , మోటారు వాహన చట్టం కేసులు సహా మొత్తం 10,431 కేసులు పరిష్కరించబడ్డాయి. జిల్లాలో ప్రతిరోజూ విధులతో పాటు- ఇతర రంగాల్లోనూ జిల్లా పోలీస్ శాఖ ప్రతిభను చాటు-కుంది. 2025 మిస్ వరల్డ్ పోటీ-ల్లో భాగంగా ఆసియా ఖండానికి చెందిన 22 మంది సుందరీమణుల పిల్లలమర్రి సందర్శనను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించారు. అలాగే జిల్లా మహిళా ఏఎస్ఐ శ్రీమతి వనజా రెడ్డి జాతీయ స్థాయి యోగా పోటీ-ల్లో గోల్డ్ మెడల్ సాధించగా, మహిళా కానిస్టేబుల్ రాధిక 74వ ఆల్ ఇండియా పోలీస్ క్లస్టర్ గేమ్స్‌లో ఆర్మ్ రెజ్లింగ్‌లో పథకం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఇకపై కూడా ప్రజల భద్రత, మహిళల రక్షణ, బాలల సంక్షేమం, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ? లక్ష్యంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు ప్రజలకు అండగా నిలుస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం,డిఎస్పి వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ నాయక్, వన్టౌన్ సీఐ అప్పయ్య, టూ టౌన్ సీఐ ఇజాజుద్దీన్, ట్రాఫిక్ సీఐ భగవంతు రెడ్డి, ఉమెన్ పి ఎస్ సి ఐ శ్రీనివాస్, భూత్పూర్ సిఐ రామకృష్ణ ఎస్ఐలు ఉన్నారు.

# జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న 252 జీవోను సవరించాలి

**- నియోజకవర్గస్థాయి, మండల స్థాయి అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణ చేయాలి**

**-టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

ప్రజలకు %--% ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ జీఓ నెం.252ను తక్షణమే సవరించాలని జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి యు డబ్ల్యూ జే హెచ్ 143 ఎల్. చందునాయక్ ప్రకటనలో డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఈ జీఓ అమలవుతుండటం దురద ృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు హక్కుగా అందించాల్సిన అక్రిడేషన్ కార్డుల్లో కోత విధించడం తగదని, గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగిస్తూ నియోజకవర్గస్థాయి, మండల స్థాయి అక్రిడేషన్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్‌కుసంబంధించిన స్పష్టమైన గైడ్లైన్స్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు.కొత్త జీఓ ప్రకారం అన్ని మండలాలకు, అన్ని పత్రికలకు అక్రిడేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేదని, రూరల్ సెంటర్ల పేరుతో పనిచేస్తున్న అనేక మంది ఫీల్డ్ జర్నలిస్టులు అక్రిడేషన్‌కు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో ఒక పత్రికకు రెండు, మూడు కార్డులకు మించి అక్రిడేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి 252 జీవోలో లేదని ఇది తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 252 జీఓ జర్నలిస్టుల్లో గందరగోళం, ఆందోళనను స ృష్టించిందని, జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న ఈ జీఓను ప్రభుత్వం పునఃసమీక్షించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా రంగానికి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులు పట్టుకొమ్మలుగా పనిచేస్తున్నారని అలాంటి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు నిబంధనలు కఠిన తరం చేస్తూ కోతలు విధించే విధంగా ప్రభుత్వం జీవో తీసుకురావడం బాధాకరమన్నారు.డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల విస్తరణతో జర్నలిజం స్వరూపమే మారిపోయిందని, డెస్క్ జర్నలిస్టులు కూడా ఫీల్డ్‌లో పనిచేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ నేపథ్యంలో డెస్క్%--%ఫీల్డ్ అనే భేదాన్ని కొనసాగించడం సరికాదన్నారు.



వేజ్ బోర్డులు లేకపోవడం, కార్మిక చట్టాలు అమలుకాకపోవడం వల్ల జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నెల తిరిగినా జీతాలు అందని దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అక్రిడేషన్ పేరుతో కోతలు విధించడం అత్యంత అన్యాయమని విమర్శించారు.

అక్రిడేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వమే జర్నలిస్టుల మధ్య విభేదాలు స ృష్టించే ప్రయత్నం చేస్తోందని, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చందునాయక్ స్పష్టం చేశారు.

# 2వ వార్డులో మూడు నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం

**-పెద్దమారూర్ గ్రామంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం**

**-సర్పంచ్ కేతపాగ జయమ్మ**

**చిన్నంబావి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం అనంతరం అభివ ృద్ధి కార్యక్రమాలు వేగంగా.కొనసాగుతున్నాయి. ఎన్నికల ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా నూతన సర్పంచ్ కేతపాగ జయమ్మ ఉపసర్పంచ్ మూగి నరేష్ యాదవ్ 1,2,వ వార్డ్ నెంబర్లు కీలక నిర?యాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు.ప్రమాణస్వీకారం జరిగిన కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే గ్రామంలో మూడు నూతన ట్రాన్స్ఫార్లేను ఏర్పాటు చేసి ప్రారంభించడం ద్వారా పాలకవర్గం అభివ ృద్ధిపై ఉన్న నిబద్ధతను చాటింది. గత పదేళ్లుగా గ్రామంలో ఇండ్ల మధ్య ఉన్న ట్రాన్స్ఫార్మర్‌తో 11/33 కేవీ విద్యుత్ లైన్ కారణంగా గ్రామ ప్రజలు నిత్యం ప్రమాదభయంతో జీవించాల్సిన పరిస్థితి నెలకొని ఉందని సర్పంచ్ తెలిపారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో విద్యుత్ సరఫరాను విభజించి, వేర్వేరు అవసరాలకు ప్రత్యేక ట్రాన్స్ఫార్లేను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. రైతుల కోసం ప్రత్యేక వ్యవసాయ ట్రాన్స్ఫారేం, త్రాగునీటి సరఫరాకు అవసరమైన బోరు బావుల కోసం ప్రత్యేక ట్రాన్స్ఫారేం, అలాగే గ్రామ వీధుల్లో ఏర్పాటు చేసిన వీధి దీపాలకు మరో ప్రత్యేక ట్రాన్స్ఫారేం ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్



సరఫరా మరింత సురక్షితంగా, సమర్థవంతంగా మారిందన్నారు.ఈ సందరరేగా సర్పంచ్ కేతపాగ జయమ్మ మూడు నూతన ట్రాన్స్ఫార్లేను అధికారికంగా ప్రారంభించారు. గ్రామ ప్రజల ప్రాణభద్రతకే అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, భవిష్యత్తులో కూడా మౌలిక సదుపాయాల అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారిస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగి నరేష్ యాదవ్, వార్డు సభ్యులు శారద, మూలే లక్ష్మి, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు రావు, చుక్కారావు, మూగి కురుమయ్య, మూలే రామక ృష?, గడ్డం శివకే శివ, మూగి నరసింహ, కర?య్య, పరశురాముడు, మూగి లోకేష్ యాదవ్ కే శివక ృష?తో పాటు విద్యుత్ శాఖ లైన్మెన్ అధికారులు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామాభివ ృద్ధే లక్ష్యంగా పాలకవర్గం సమష్టిగా పనిచేస్తుందని ఈ సందరరేగా నాయకులు స్పష్టం చేశారు.

# స్థానిక ఎన్నికలలో 42% శాతం ఇస్తామని మోసం చేసిన ప్రభుత్వం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 26 ప్రజా జ్యోతి**

నారాయణ పేట్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో బీసీ జాగ ృతి సేన జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో బీసీ జాగ ృతి సేన ముఖ్య నాయకుల సమావేశం లో బీసీ జాగ ృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి క ృష? యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగాయని జనరల్ స్థానాలలో సైతం అధిక శాతం బీసీలే ఎన్నిక కావడం బీసీ దళపతి ఆర్ క ృష?య్య ఉద్యమాలవల్లే సాధ్యమైందని, ఏ పార్టీ గొప్పతనం కాదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిన అధికార పార్టీ సర్పంచులను తమ వైపు మలుపు కోవడానికి సన్మానాల పేరిట నాటకాలకు తెరలేపిందని మోసపోవడానికి బీసీలు సిద్ధంగా లేరని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే , ఎంపిటిసి,, జెడ్పిటిసి,మున్సిపల్, నగర పాలక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీజాగ ృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులుఎడ్ల కుర్మయ్య లు మాట్లాడుతూ ఈనెల 29 తారీకు నుండి ప్రారంభమయ్యే శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై, కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు కై బి ఆర్ఎస్,బిజెపి పార్టీలు అధికార పార్టీని నిలదీయాలని, కోరారు,

ఈ కార్యక్రమంలో దత్తు ప్రకాష్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు క ృష?, గౌడుగు నర్సిములు, కుర్వ వెంకటేష్, శ్రీను, వాజీద్, సోఫి మజర్ హుస్సేన్, భీమప్ప, నర్సిములు, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## నట్టల నివారణ మందుల పంపిణీ



**చిన్నంబావి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో నూతన సర్పంచ్ మద్దూరి శంకర్, ఉపసర్పంచ్ పింజారి భాష ఆధ్వర్యంలో పశువైద్య శాఖ సహకారంతో మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ సందరరేగా సర్పంచ్ మద్దూరి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను ప్రతి యాదవ సోదరులు తమ మేకలు, గొర్రెలకు తప్పనిసరిగా వినియోగించి రోగాల నుంచి రక్షణ పొందాలని సూచించారు.ముందస్తు జాగ్రత్తలతో పశుసంపదను కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గూడపు శివారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గొల్ల బాలపీరు, గొల్ల మహేష్, గొల్ల కురుమయ్య, గొల్ల రామచంద్రయ్యతో పాటు యాదవ సంఘ సభ్యులు, యాదవ సోదరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఓర్వలేక బోర్ స్టార్టర్‌ను తగలబెట్టిన దుండగులు



**వంగూరు డిసెంబర్26(ప్రజా జ్యోతి )**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామపంచాయతీ బోరు స్టార్టర్ ను పెట్రోల్ పోసి తగలబెట్టారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అంకునారమ్మ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఉన్న సమస్యలలో ఒకటవ ,రెండవ వార్డులలో నీటి సమస్యను తీర్చి, అదేవిధంగా గ్రామపంచాయతీ ఉన్న ఏకైక బోరు స్టార్టర్ ప్రాబ్లం ఉండడంతో వాటి సమస్యను కూడా పరిష్కరించారు. ఎన్నిక సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం చూసి కొందరు దుర్మార్గులు బోర్ స్టార్టర్ ను పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లైన్మెన్ సంఘటన స్థలం చేరుకొని ఇది షార్ట్ సర్క్యూట్ కు వల్ల జరగలేదని కావాలని ఎవరు చేశారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా సంఘటన స్థలానికి పోలీసులు కూడా చేరుకొని విచారణ చేపట్టారు. కార్యక్రమంలో అంకు సురేందర్, వార్డ్ మెంబర్ మీసాల శివ, తాడెం రేణుక రవి. భాస్కర్ రెడ్డి. రాజు దొర , సల్వాది గోపాల్ ,సల్వాది అశోక్, రవీందర్, నిజాముద్దీన్, గోపాల్. ఎలక్ట్రిషన్ నరేందర్. వాటర్ మాన్ పర్వతాలు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు

**కొల్లాపూర్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి**

మొలచింతలపల్లి గ్రామలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా గ్రామంలో సిపిఐ పార్టీ జెండా ఎగరవేసి కేకు కట్ చేసి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్న సిపిఐ నాయకులు. కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు మాట్లాడుతూ. సమ సమాజ స్థాపన ధ్యేయంగా సిపిఐ ముందుకెళ్తుంది అని భారతదేశానికి సంపూర? స్వాతంత్రం కోసం పిలుపునిచ్చిన రాజకీయ పార్టీలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందు వరుసలో ఉన్నది భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికుల కోసం కర్షకుల కోసం అసంఘటిత కార్మికుల కోసం అనేక సంఘాలను నిర్మించి పోరాటం చేసి వారి యొక్క హక్కులను సాధించుకోవడంలో కీలకపాత్ర పోషించింది కార్యక్రమంలో శాఖ కార్యదర్శి జంగం శివుడు. పబ్బతి లక్ష్మయ్య. శివకుమార్. రాఘవేంద్ర. గోవింద్ రెడ్డి. కేశవులు. శ్రీరాములు. శ్రీశైలం. రాముడు. వజీర్. మల్లేష్. బంగారయ్య. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

